# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 501 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.29.10.2025 పేజీలు : 6 వెల : రూ.4






నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి











## తల్లిదండ్రులందరికీ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ ఒక మనవి - ఒక ప్రమాదం మనందరికీ పాఠం కావాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

1ఒక్క నిర్లక్ష్యం వందల కుటుంబాల జీవనాన్ని చిద్రం చేస్తుంది.

2ఒకరు తాగి రోడ్డు మీదకు రావడం వల్ల జరిగిన ప్రమాదంలో 20 ప్రాణాలు మాయమయ్యాయి.

3 ఆ 20 మంది వెనుక 20 కుటుంబాలు కన్నీరు మునిగిపోయాయి
ప్రతి ఇంట్లో ఆవేదన మాత్రమే మిగిలింది.

4 మరణించిన శంకర్ కుటుంబం కూడా రోడ్డున పడిపోయింది
ఒక్క తప్పు అడుగు జీవితం మొత్తాన్ని మార్చేసింది.

5 బస్ డ్రైవర్, క్లీనర్, యజమాని – జైలు పాలు అయ్యారు.

6 ట్రావెల్స్ యాజమాన్యం కార్యాలయాలు మూసివేయబడ్డాయిబీ వందల ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు.


7 మొత్తం 250 కుటుంబాలు ఈ ఒక్క ప్రమాదం వల్ల ఆర్థిక, మానసికంగా కూలిపోయాయి.

8 వ్యాపారాలు మూతపడ్డాయి, కుటుంబాలు అప్పుల్లో మునిగిపోయాయి
నెలాఖరులో ఇఎంఐలు, అద్దెలు చెల్లించలేని పరిస్థితి.

9 ఒకరి నిర్లక్ష్యం వందల మంది జీవనాన్ని నాశనం చేస్తుందని ఈ సంఘటన మనకు చెబుతోంది.

తల్లిదండ్రులారా, మన పిల్లలు రాత్రి 10 దాటిన తర్వాత ఎక్కడ ఉన్నారో గమనించండి "నా పిల్లాడు అలాంటివాడు కాదు" అనే నమ్మకాన్ని మించి, "నా పిల్లాడికి జాగ్రత్తగా ఉండమని నేర్పాలి"

## శంకర్ మఠంలో గణపతి శారదాంబ చంద్రమౌళి స్వర స్వామి ఆదిశంకరాచార్య ఆలయం దర్శించుకొని ప్రత్యేకతలు పూజలు చేసిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి హైదరాబాద్ నల్లకుంటలోని శంకరమఠంలో గణపతి, శారదాంబ, చంద్రమౌళీశ్వర స్వామి, ఆదిశంకరాచార్యుల ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శంకరమఠంలో శృంగేరి శారదా పీఠం జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీతీర్థ మహాస్వామి వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. "ధర్మ విజయ యాత్ర" లో భాగంగా హైదరాబాద్‌కు విచ్చేసిన శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామి వారికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వేములవాడ ఆలయ అభివృద్ధి వివరాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి వెంట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.


S.S. MINI

సూపర్ మార్ట్ అమ్మబడును

అడ్రస్ : న్యూ ఆరోగ్య హాస్పిటల్ ప్రక్కన, జమ్మిబండ రోడ్, ఖమ్మం.

Contact : 8522822750, 9000005078



## రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టు ఎన్నింటిపై సమగ్ర అధ్యయన పూర్తి చేసి నివేదిక అందించాలన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులన్నింటిపైనా సమగ్రమైన అధ్యయనం పూర్తి చేసి నివేదికలను తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల వారిగా విశ్లేషణలు జరగాలని స్పష్టంగా చెప్పారు. 'కాంప్రహెన్సివ్ డ్యామ్ సేఫ్టీ ఎవల్యూషన్' (సి డి ఎస్ ఈ) కు సంబంధించి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ . ఇటీవల రాసిన లేఖపై ముఖ్యమంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి ఉన్నత స్థాయి సమావేశంలో సమీక్షించారు. నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర జల శక్తి మంత్రి, లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించిన ముఖ్యమంత్రి , అందుకు అనుగుణంగా ప్రాజెక్టుల వారిగా సమగ్రమైన వివరాలతో విశ్లేషణలు జరగాలని, రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపైనా స్టేటస్ రిపోర్ట్‌లను తయారు చేయాలని ఆదేశాలిచ్చారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సమావేశంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. బ్యారేజీల మరమ్మత్తులకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు చెప్పారు. ప్రాజెక్టుల వారీగా రూపొందించే పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిర్ణయించారు. తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80 టీఎంసీల నీటిని తరలించడానికి వీలుగా ప్రాజెక్టుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు. తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాజెక్టుపై సమీక్షలో చర్చించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే విధంగా ఈ ప్రణాళికలు సిద్ధం కావాలని చెప్పారు. ఇందుకు పాత పనులను ఉపయోగించుకుంటూ ముందుకు వెళ్లేందుకు వీలుగా అంచనాలను తయారు చేయాలని సూచించారు. సుందిళ్లను మరమ్మత్తు చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తరలించేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని కూడా ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు.

## మొంథా తుఫాను తీవ్రతపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి సమీక్షిస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతినివాస్ న్యూస్ అక్టోబర్ 28

సమీక్షలో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత, ఇతర ఉన్నతాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి లోకేష్ మొంథా తీవ్ర తుఫాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని వివరించిన అధికారులు ఏ ప్రాంతంలో మొంథా తుఫాను తీరం దాటుతుందో అధికారులను ఆరా తీసిన మంత్రి నారా లోకేష్ నిన్నటి నుంచి వివిధ జిల్లాల్లో కురిసిన వర్షపాతంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి లోకేష్ ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించిన మంత్రి లోకేష్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నేతలు, కార్యకర్తలు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం తుఫాను ప్రభావంతో వివిధ పంటలకు వాటిల్లిన నష్టంపై అధికారులను ఆరా తీసిన మంత్రి నారా లోకేష్ మొంథా తుఫాను ప్రభావంతో కోనసీమలో ఉద్యానపంటలు దెబ్బతినే అవకాశం ఉందని మంత్రి నారా లోకేష్ కు వివరించిన అధికారులు.

## మాజీ మంత్రి హరీష్ రావు ఇంట్లో విషాదం



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు, ఈరోజు తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. వయోభారం, అనారోగ్య కారణాల వల్ల ఆయన మరణించినట్లు కుటుంబ వర్గాలు తెలిపాయి. రాజకీయాల్లో హరీష్ రావు విజయానికి, వ్యక్తిత్వానికి తండ్రి ప్రోత్సాహం, మార్గ దర్శకత్వం ఎంతో ఉందని సన్నిహితులు చెబుతుం టారు. సత్యనారాయ ణ,మరణ వార్త వినగానే బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, హరీష్ రావు కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సత్యనారాయణ భౌతికకా యాన్ని సందర్శించి, నివాళులు అర్పించేందుకు పలువురు రాజకీయ ప్రముఖులు, నేతలు, ప్రజాప్రతినిధులు హరీష్ రావు నివాసానికి చేరుకుంటున్నారు. ఈ విషాద సమయంలో హరీష్ రావు కుటుంబానికి ధైర్యం చేకూరాలని అభిమానులు, శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు. తన్నీరు సత్యనారాయణ, మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, వారి మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సత్యనారాయణ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీష్ రావుకు ఫోన్ చేసి పరామర్శించిన కేసీఆర్, కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరికాసేపట్లో వారి నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, తన సోదరిని, కుటుంబ సభ్యులను కేసీఆర్ ఓదార్చనున్నారు.

# ఘనంగా పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు నిర్వహించిన భూక్యా సురేష్ నాయక్.





నివాస్ న్యూస్ ప్రతినిధి

ది. 28/10/2025 మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకొని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల జలగం నగర్ నందు శ్రీనివాస రెడ్డి గారి చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కట్ చేసిన అనంతరం పెద్ద తండా పరిధిలో గల మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం లో మానసిక వికలాంగులతో కేక్ కట్ చేయించి అన్నధాన కార్యక్రమం నిర్వహించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమాలకి ముఖ్య అతిధి గా మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు గారు హాజరయ్యారు,

వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబ్బటి సుబ్బారావు, కందుకూరు వెంకటనారాయణ,బానోత్ కిషోర్, బానోత్ హరి,అశోక్ నాయక్,పాలేరునియోజక వర్గ అత్మా కమిటీ డైరెక్టర్ ఎన్.పి. చారి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, సంగయ్య,శేషిరెడ్డి, సురేష్ రెడ్డి, రమేష్, కిరణ్, రాము మరియు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


## 30న జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి

ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు.




మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 28(నివాస్ న్యూస్):ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ బీఈడీ పీజీ మరియు ప్రభుత్వ యూనివర్సిటీల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతి బస్సు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు విద్యార్థుల స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 7800 కోట్ల స్కాలర్షిప్లో పెండింగ్లో ఉండడం వల్ల పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం విద్యాశాఖ మంత్రి లేరని మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కన్వీనర్ పెద్దపులి బాసు మండల నాయకులు వినయ్ ప్రవీణ్ యాకన్న మహేశ్వరి అనిత తదితరులు పాల్గొన్నారు.


## వాసవీ ఆలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కార్తీక దీపోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపాలు వెలిగించారు. శివలింగం ఆకారంలో ప్రత్యేక ముగ్గులతో శోభ, సుజాత, వీణ అలంకరించారు. అనంతరం దీపోత్సవంలో పలువురు పాల్గొని, కార్తీక మాసంలో దీపోత్సవ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మీరాబాయి, మక్తల్ మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ, మనసాని సరళ, వడ్వాట్ సుజాత, రేఖ, శిరీష, ఇతర మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కనుబడుట లేదు

కుమారి కె. జాన్సీ, తండ్రి పేరు: రాజు, వయస్సు: 18 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, జాతి: బి.సి (గౌడ్), నివాసం: బి.జె.ఆర్ నగర్, అంబేద్కర్



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ అక్టోబర్ 28

ఫిర్యాదుదారుడు శ్రీ కె. రాజు, వయస్సు: 50 సంవత్సరాలు, తండ్రి పేరు: మోహన్ రావు, వృత్తి: కూలీ, జాతి: బి.సి (గౌడ్), నివాసం: బి.జె.ఆర్ నగర్, అంబేద్కర్ నగర్, కాప్రా (మండలం), మేడ్చల్ (జిల్లా), సెల్: 9951989042, 9703975080.

మిస్సింగ్ వివరాలు:

కుమారి కె. జాన్సీ, తండ్రి పేరు: రాజు, వయస్సు: 18 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, జాతి: బి.సి (గౌడ్), నివాసం: బి.జె.ఆర్ నగర్, అంబేద్కర్ నగర్, కాప్రా (మండలం), మేడ్చల్ (జిల్లా), ఎత్తు: 4.5 అడుగులు, వర్ణం: తెల్లగా, దుస్తులు: నలుపు ప్యాంటు, మరూన్ టాప్, మాట్లాడే భాషలు: తెలుగు, హిందీ.

కేసు విషయాలు:

ఫిర్యాదుదారుడు శ్రీ కె. రాజు తెలిపిన ప్రకారం, తన చెల్లెలు కుమారి కె. జాన్సీ, వయస్సు 18 సంవత్సరాలు, చాదర్‌ఘాట్ వద్ద టైలరింగ్ శిక్షణ పొందింది. శిక్షణ పూర్తయిన తరువాత పదిరోజుల క్రితం ఫిర్యాదుదారుడి ఇంటికి వచ్చి ఉండేది. 28.10.2025 తేదీ రాత్రి సుమారు 00:30 గంటలకు బాత్రూమ్‌కి వెళ్లిన తర్వాత తిరిగి ఇంటికి రాలేదు. ఇంటి పరిసరాల్లో వెతికినా కనబడలేదు. తరువాత బంధువులు, స్నేహితులు మరియు పరిచయస్థుల వద్ద కూడా వెతికినా ఫలితం దొరకలేదు. కావున తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు అభ్యర్థించారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్. పోటీలకు ఎంపికైన బాలికలకు ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేసిన పి ఈ టి.బి.గోపాలం.



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ బి.గోపాలం.వనపర్తి జిల్లా ఇంచార్జ్) ఆధ్వర్యంలో ఈనెల 27న కొత్తకోట సోషల్ వెల్ఫేర్ బాలికల కళాశాల విద్యార్థినులకు రోడ్ స్పీడ్ సైకిల్ పోటీలను నిర్వహించి, క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటిన 15 మంది బాలికలను రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపిక చేసినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే. మాధవి, వనపర్తి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఇన్చార్జ్ బి.గోపాలం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన బాలికలకు బి.గోపాలం ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన బాలికలు ఈనెల 31 నుండి నవంబర్ 2 వరకు యద్రాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి సైకిలింగ్ పోటీలకు ఎంపికైన 15 మంది బాలికలు:- ఐశ్వర్య, శ్రీలక్ష్మి, పావని, ఎస్. నందిని, బిందు, అఖిల ,కే. నందిని, హిందూ, పూజ, చింటూ, మాధురి, అనూష ,అక్షయ, సి. ఇందు, కీర్తన ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కే. మాధవి తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిలింగ్ క్రీడలకు ఎంపికైన బాలికలను అందుకు కృషి చేసిన పిడి బి .స్వప్న,ను, పిఈటి కె. దివ్యభారతిని ప్రిన్సిపాల్ మాధవి ,ఇంచార్జ్ బి.గోపాలం, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.

## బెల్ట్ షాపులను మూసివేయండి

కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్...



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా ఉట్కూర్.మండలం బిజ్వార్ గ్రామం.గీత వృత్తిని దెబ్బతీస్తున్న బెల్టు షాపులను తక్షణమే మూసివేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ సన్నిధిలో నిర్వహించిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రభుత్వమే ఆదాయం కోసం బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తోందని,దీంతో గీత వృతిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న వేలాదిమంది కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారన్నారు.గీత వృత్తిని చేస్తూ ఇప్పటివరకు ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడిపోయిన వికలాంగులైన వారికి బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.గీత కార్మికుల కుటుంబాల్లోని నిరుద్యోగ యువతకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.ఈ సమావేశంలో గౌడ సంఘం నాయకులు పూజారి నారాయణ గౌడ్, నరసింహా గౌడ్,వెంకప్ప గౌడ్,రవి గౌడ్,సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 40 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

నివాస్ న్యూస్ ప్రతినిధి

వేంపల్లె(కడప జిల్లా) : కడప జిల్లా వేంపల్లె అటవీ రెంజ్ పరిధిలోని బోలగొందిచెరువు బీట్ పరిధిలోని గొరివికనుమ అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లను అటవీ శాఖాధికారులు అరెస్టు చేశారు. ఈ వివరాలను విలేకరుల సమావేశంలో జిల్లా డిఎఫ్ఒ వినీత్ కుమార్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. గొరివికనుమ అటవీ ప్రాంతంలో అక్రమ ఎర్రచందనం రవాణా సమాచారం అందడంతో బోలగొందిచెరువు బీట్‌లో కూబింగ్ చేపట్టారు. ఎర్రచందనం చెట్లను నరికి దుంగలుగా మార్చి రవాణా చేసేందుకు శ్రీ సత్యసాయి జిల్లాలోని తలుపుల మండలానికి చెందిన వ్యక్తులు సిద్ధం చేస్తుండగా 40 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని వేములగొందికి చెందిన పోతలపల్లె మల్లికొండ, కాయలపల్లెకు చెందిన వీరాంజనేయులు, చిన్నవారిపల్లెకు చెందిన చెన్నకేశవులను అరెస్టు చేశారు. కాయలపల్లెకు చెందిన కలువపల్లె మనోహర్ నాయుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని డిఎఫ్ఒ తెలిపారు.

## రక్తదానం- ప్రాణదానం






నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచలో రెడ్ క్రాస్,లైన్స్ క్లబ్ మరియు ఎన్సిసి,ఎన్.ఎస్.ఎస్. సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరమును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా వ్యవహరించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ రక్తదానం మానవతా విలువలను ప్రతిబింబించే అత్యున్నత సేవ అని, యువత ఈ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ ఒక్కరు రక్తదానం చేస్తే నలుగురి ప్రాణాలు కాపాడినట్లని ఇప్పటివరకు జిల్లాలో ఎన్నో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని వందల మందికి తల సేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి తమ సొసైటీ ద్వారా ప్రాణదానం చేయడం జరిగిందని, కాబట్టి విద్యార్థిని విద్యార్థులు ఈ రక్తదానం పైన అవగాహన కలిగి ఉండి తప్పనిసరిగా రక్తదానం చేయడంలో ముందుండాలని బాధితులను ఆదుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు,డాక్టర్ ఎన్.శ్రీదేవి మరియు ఎన్సిసి కోఆర్డినేటర్ ధర్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు పారెల్లి శ్రీనివాస్,ధర్మారావు, ఈ శ్రీనివాస్,పవన్ మరియు భూక్య శ్రీనివాస్ లు రక్తదానం చేయడం జరిగింది. వీరిని ప్రేరణగా తీసుకొని కళాశాల విద్యార్థిని విద్యార్థులు దాదాపు 30 మంది ఈ శిబిరంలో రక్తదానం చేయడం జరిగింది.రక్తదానం చేసిన వారికి రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సర్టిఫికెట్లు మరియు మెమెంటోలను బహుమతిగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జె.మాధవి టి.అరుణ కుమారి,డి రమేష్ శెట్టి స్వరూపారాణి, పొట్లపు శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు, దీపిక,విమల,కరిమ, హారిక,రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తాను దాచుకున్న డబ్బులతో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు జరిపిన విద్యార్థి

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ మండలం పునుకుల గ్రామ పంచాయతీ ప్రభుత్వ పాఠశాల నందు ప్రియతమ నాయకులు రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పొంగులేటి అభిమాని ఆవుల మధు ఆధ్వర్యంలో వారి తనయుడు ఆవుల రంగయ్య రఘువరన్ తాను దాచుకున్న డబ్బులను మంత్రి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాను చదువుతున్న పాఠశాల పిల్లలకు ఒక పూట భోజనం పెట్టాలని నిర్ణయించుకోవడంతో సుమారు 150 మంది పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి మన ప్రియతమ నాయకులు శ్రీనన్న కి పిల్లలందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ టౌన్ అధ్యక్షులు నూకల రంగారావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్, ఆవులమధు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విజయ్, పిట్టల రామారావు, ఇజ్జగాని రవిగౌడ్ చిర్ల వెంకటరెడ్డి,బాలాజీ, చింతలపూడి వెంకటరెడ్డి, బద్దికిషోర్, జోషి,బండి నాగరాజు పిల్లలకు భోజనాలు వడ్డించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాంబాబు,శివ, సురేష్,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ట్రాఫిక్ సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ అక్టోబర్ 28 జవహర్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ క్రాస్‌రోడ్స్‌లో ఈ రోజు మధ్యాహ్నం 12 నుండి 12:30 గంటల వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ట్రాఫిక్ సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లతో ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 మందికి పైగా ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. దేశ రక్షణ మరియు ప్రజల సంక్షేమం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అనేక మంది అమరవీరుల గొప్పతనాన్ని తెలియజేయడమే దీని లక్ష్యం. త్యాగాలు వృధా కాకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలని మరియు చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వానికి మరియు పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. అలాగే, రాచకొండ కమిషనరేట్‌లో ప్రజల కోసం మరణించిన కొంతమంది పోలీసు అమరవీరులను స్మరించుకున్నారు. రోడ్లపై విధులు నిర్వర్తిస్తున్నప్పుడు ప్రమాదాలలో చాలా మంది ట్రాఫిక్ పోలీసులు ప్రాణాలు కోల్పోయారని కూడా సమాచారం. ఈ విషయాలు తెలుసుకున్న తర్వాత, వారందరూ చాలా సంతోషంగా ఉన్నారు మరియు వారు ఖచ్చితంగా పోలీసులతో సహకరిస్తారని మరియు ట్రాఫిక్ నియమాలను పాటిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సైలు ఇంద్రారెడ్డి, జోజి, ఏ ఎస్ ఐ శ్రీనివాస్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు....

# టీకాలతో పశువుల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి

## రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి,మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి.రేగొండ మండలం, భూపాలపల్లి నియోజకవర్గం.పశువులకు సకాలంలో గాలికుంటు నివారణ టీకాలు వేయించడం ద్వారా పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటాయని రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య మరియు క్రీడల మరియు యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లతో కలిసి పాల్గొన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసిన అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి.మాట్లాడుతూ పశువులకు టీకాలు వేయించటం ద్వారా పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరిగి, వ్యాధుల ప్రభావం తగ్గుతుందన్నారు. గాలికుంటు వంటి వ్యాధులు పశువుల పాలు, ఉత్పత్తితో పాటు రైతుల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. ప్రతీ ఒక్క రైతు తన పశువులకు తప్పనిసరిగా 6 నెలల వ్యవధిలో సంవత్సరానికి 2.టీకాలు వేయించాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం పాడిపరిశ్రమ ను పూర్తిగా విస్మరించింది.అస్సలు ఈ శాఖను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వం వరివేస్తే ఉరి అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సిరి అని నిరూపించారన్నారు రాష్ట్రంలో అర్హులైన ప్రతిపేదవానికి ఇందిరమ్మ ఇళ్లు పార్టీలకు అతీతంగా ఇస్తుందని తెలిపారు బీద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు వారు చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్న అక్కసుతో కొంతమంది మాట్లాడుతున్నారన్నారు. ఎవరు ఎన్ని మాట్లాడినా వారి ప్రజలు పట్టించుకోరున్నారు.

# మండలంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

## గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి కేక్ కటింగ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో 9 గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు




నివాస్ న్యూస్ లక్ష్మిదేవిపల్లి

స్థానిక మండలంలోని 31 పంచాయతీల్లో తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు.ప్రతి పల్లెల్లో వీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలతో నిండిపోయాయి. ప్రతి గ్రామంలో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆదేశాలతో కేక్ కటింగ్ లు, అన్నదాన కార్యక్రమాలతో ఆయన అభిమానులు,కాంగ్రెస్ నేతలంతా సమాజ,సామాజిక సేవా కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి ఆధ్వర్యంలో లక్ష్మిదేవిపల్లి మండలంలోని లక్ష్మిపురం, ప్రశాంత్ నగర్, చాతకొండ, హేమచంద్రాపురం,సీతారాంపురం, వేపలగడ్డ,పంచాయతీల్లో స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పూణెం శ్రీనివాస్,జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, అంతడుపులకృష్ణ,అప్సర్ ఖాన్,బలరాం నాయక్, సూరిబాబు,మాజీ సర్పంచులు బండ వెంకటేశ్వర్లు,సేవ, లాలు,తాటి పద్మ,భూక్య పద్మ, బాదావత్ అనూష,పూణెం సంధ్య,చింత సుజాత, గాంధీ,భరత్,నందు, బోయిన్పల్లి రాము,ఉబ్బని రాజు,కొంపల్లి వీరయ్య, సమ్మయ్య,మతిన్ తదితరులు పాల్గొన్నారు.

# మరో ప్రపంచ రికార్డులో ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర

## శభాష్ విశ్వామిత్ర అని ప్రశంసించిన బండారు దత్తాత్రేయ



నివాస్ న్యూస్ చుంచుపల్లి

చుంచుపల్లి మండల నివాసి ప్రకృతిని సంరక్షించాలనే సంకల్పంతో వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో సేవలందిస్తున్న విశ్వామిత్ర చౌహాన్ మరో విశేష రికార్డు సాధించారు. హర్యానా గవర్నర్‌గా సుదీర్ఘకాలం సేవలందించిన బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేట్ మరియు మెడల్ ను విశ్వామిత్ర చౌహాన్ అందుకున్నారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం విశ్వామిత్ర చౌహాన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. ఆయన కృషిని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అనంతరం బండారు దత్తాత్రేయ తో కలిసి విశ్వామిత్ర చౌహాన్ తైవాన్ మామిడి మొక్కను నాటారు. ఇది ఆయన నాటిన 1244వ మొక్కగా గుర్తించబడింది. ప్రకృతిని కాపాడటంలో విశ్వామిత్ర చౌహాన్ చేస్తున్న ప్రయత్నాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయి అని పేరొన్నారు.

# మొంథా ఎఫెక్ట్ - 107 రైళ్లు రద్దు

నివాస్ న్యూస్ ప్రతినిధి

విజయవాడ : మొంథా తుపాను దృష్ట్యా ప్రయాణికుల భద్రత కోసం రైల్వే శాఖ చర్యలు చేపట్టింది. కోస్తా ప్రాంత జిల్లాలకు వెళ్లే పలు రైళ్లను రద్దు చేసింది. నేడు, రేపు నడిచే 107 రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఇవాళ 70 రైళ్లు, రేపు 36 రైళ్లు, ఎల్లుండి ఒక రైలు రద్దు చేసినట్లు పేర్కొంది. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖ, గుంటూరు మీదుగా నడిచే పలు రైళ్లు ఇందులో ఉన్నాయి.

# గ్రూప్ వన్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న మండల ప్రజా పరిషత్ అధికారులు

## సేవ భావంతో విధులు నిర్వహించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 28, (నివాస్ న్యూస్): గ్రూప్ వన్ ద్వారా జిల్లాకు కేటాయించబడి శిక్షణా పూర్తి చేసుకున్న మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు మహబూబాబాద్ డి.సుస్మిత, చిన్న గూడూరు ఎం. సుజాత, నరసింహులపేట వై .అంజలి, గంగారం డి.వైష్ణవి, బయ్యారం డి.దీపిక లు మంగళవారం రోజున విధులలో చేరిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.క్షేత్రస్థాయిలో ప్రభుత్వం ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అభివృద్ధిలో కీలక భూమిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు పోషించాలని అందుకు నిబద్ధత, సేవ భావంతో విధులు నిర్వహించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ కొత్తగా చేరిన ఎంపీడీవోలకు సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య ప్రణాళిక అధికారి పురుషోత్తం, ఉన్నారు.

# కీసరలో అమర పోలీసులకు ఘన నివాళి

## విద్యార్థులతో భారీ ఫ్లాగ్ మార్చ్ జోహార్ అమరవీరులారా అంటూ నినాదాలు





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర, అక్టోబర్ 28:

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. కీసర ప్రధాన చౌరస్తాలోని డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐ ఆంజనేయులు, ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసు అమరవీరుల సేవలను స్మరించుకుంటూ, కీసర పరిధిలోని ప్రైవేట్ కళాశాల విద్యార్థులతో కలిసి పోలీసులు భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం, అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేసి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులకు, వారి కుటుంబాలకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పోలీసులు మాట్లాడుతూ, ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ "జోహార్ అమరవీరులారా" అంటూ నినాదాలు చేశారు. పోలీసు సిబ్బంది చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, స్టేషన్ సిబ్బంది మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్త, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు....






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 28 మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ పై ఉద్యోగులకే కాకుండా ప్రజలకు అవగాహన కల్పించి అవినీతిని నిరోధించడంలో అందరు భాగస్వాములు కావాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ పి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్త, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అవగాహన వారోత్సవాల ద్వారా ఉద్యోగులలో, ప్రజలలో పూర్తి అవగాహన కల్పించి అవినీతి, అక్రమాలను నిరోధించాలని అన్నారు. ప్రభుత్వ మార్గనిర్దేశాల మేరకు విజిలెన్స్ ద్వారా ప్రభుత్వానికి రావలసిన అన్ని రకాల ఆదాయాలకు గండి పడకుండా చూడడం, ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అనవసర ఖర్చు అవినీతి జరగకుండ,ప్రభుత్వ వనరులను సహజ వనరులను దుర్వినియోగం కాకుండా కాపాడడం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ అన్నారు. విజలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా తమ తమ శాఖలలో క్రింది స్థాయి వరకు ఎక్కడ అవినీతి జరుగకుండా తమ విధులలో పారదర్శకత, జవాబుదారీతనం తో విధులు నిర్వహించాలని సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా డివిజన్, మండల్ల మున్సిపల్ స్థాయిలో వారోత్సవాలు నిర్వహించాలని ఇందులో భాగంగా స్కూళ్లలో క్విజ్ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని విభాగాలు కూడా ఈ కార్యకలాపాలను చేపట్టి ఫోటోలు పంపాలన్నారు ప్రతి డిపార్ట్ మెంట్ నుండి ప్రజలకు ఏఏ సేవలు అందిస్తారనే అంశాలను ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అడిగిన సమాచారాన్ని ఏలాంటి సమస్యలు లేకుండా అందించాలన్నారు. విధి నిర్వహణలో ఏలాంటి వత్తిళ్లకు గురికాకుండా నిజాయితీగా సేవలందించాలన్నారు. రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అవినీతిరహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వ అధికారులందరూ సహకరించాలన్నారు. ప్రభుత్వ నిధులు దారి మళ్లకుండా, అనవసరపు నిర్మాణాలు ఖర్చులు జరుగకుండా, అవినీతిని నిరోధించడంమే విజిలెన్స్ ప్రధాన లక్షమని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్ మెంట్ కు ప్రతి డిపార్ట్ మెంట్ సహాయ సహకారాలు అందించాలన్నారు. అన్ని శాఖలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తూ అవినీతిరహిత సమాజానికి తోడ్పడాలన్నారు. విజిలెన్స్ శాఖ వారు ప్రారంభించిన టోల్ ఫ్రీ నెం.14432 ను ప్రజలందరు వినియోగిచుకొని అవినీతి సమాచారాన్ని అందించాలని కోరారు. అనంతరం కలెక్టర్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు పోస్టర్ ను రిలీజ్ చేసి, సిబ్బందితో విజిలెన్స్ పరిపాలన ప్రతిజ్ఞ చేయించారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, విజిలెన్స్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# పుట్రేల గ్రామంలో విషాదం - బూందీలో కలిసిన ఎలుకల మందు తిని - 3.ఏళ్ల శ్రేయాస్ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టడుతున్నాడు

## ఈ బాలుడకు వైద్యం చేయించి బాలుడి ప్రాణాలను-శాసనసభ్యులు కాపాడాలి! డెమోక్రసీ జర్నలిస్ట్ మెహర్ బాబా!




తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా నివాస్ న్యూస్:అక్టోబర్,28 విసన్నపేట మండలం పుట్రేల గ్రామంలో చోటుచేసుకున్న ఘటన అక్కడి ప్రజలను కలచివేసింది. గ్రామస్థులైన కారుమంచి సన్నీ,ధనలక్ష్మి దంపతుల కుమారుడు కారుమంచి శ్రేయాస్ (3 సంవత్సరాలు) ప్రమాదవశాత్తు విషం తినడం వల్ల తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వివరాల ప్రకారం,శ్రేయాస్ అమ్మమ్మ ఇంట్లో ఉన్న ఎలుకలను చంపేందుకు బూందీ లో ఎలుకల మందు కలిపి పెట్టడం జరిగింది.

ఆ విషయం తెలియని చిన్నారి శ్రేయాస్ ఆ బూందీని తిన్నాడు. కొద్ది సేపటికే శ్రేయాస్ అస్వస్థతకు గురవ్వడంతో కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంటనే అతన్ని హుటాహుటిన విజయవాడ ఎనికేపాడు వద్ద గల ఆంధ్రా హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు. వైద్యులు తెలిపిన ప్రకారం,శ్రేయాస్ కిడ్నీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రోజుకు 8,సార్లు డయాలసిస్ చేయాల్సి వస్తోందని,చికిత్స ఖర్చు సుమారు ఎనిమిది లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లుగా బాధ్యతలు ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవనం సాగించే ఆ తల్లిదండ్రులు ఇంత భారీ వైద్య ఖర్చును భరించలేక ఆవేదనలో ఉన్నామని తమ బిడ్డ ప్రాణం కాపాడాలని దాతల సహాయానికి అభ్యర్థన చేస్తున్నారు. గ్రామస్థులు,స్థానికులు,

మానవతావాదులు స్పందించి ఆ చిన్నారి ప్రాణరక్షణ కోసం సహకరించాలని కోరుతున్నారు. దాతలు ముందుకు వస్తే ఒక అమాయక చిన్నారి ప్రాణం నిలిచే అవకాశం ఉందని కుటుంబసభ్యులు కన్నీటితో వేడుకుంటున్నారు. దాతలు సహాయం చేయవలసిన ఫోన్ పే మరియూ గూగుల్ పే లి నెంబర్లు – 9705879604

# అవేర్నెస్ అలర్ట్ బ్రాడ్కాస్టింగ్స్ సాంకేతికత వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుంది.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

తుపాను సమాచారాన్ని ప్రజలకు వివిధ రూపాల్లో అందించాలన్న సీఎం గారి ఆదేశాల మేరకు కోస్తా జిల్లాల్లోని 26 తీరప్రాంత గ్రామాల్లో ప్రయోగాత్మకంగా మొంథా తుపాన్ హెచ్చరికలు రియల్‌టైమ్ వాయిస్ అలర్ట్‌లను క్షణాల్లో అందిస్తున్నారు. విద్యుత్ అంతరాయం జరిగినా 360డీ హార్న్ స్పీకర్ వ్యవస్థ, ఒక కిలోమీటరు పరిధిలో కూడా స్పష్టమైన హెచ్చరికలను అందిస్తుంది.ఈ వ్యవస్థ మరిన్ని గ్రామాల్లో విస్తరించనున్నారు. ప్రజలకు మెసేజెస్, ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ కాల్స్, టాంటాంలు, క్షేత్రస్థాయిలో అధికారుల ద్వారా, అన్ని విధాలా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.

# గురిగింజ నలుపు ఎరగదనుకున్నట్లుగా -ఇక్కడ ఎంపీ - ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారు

**మీ ఇరువురి స్వలాభ రాజకీయ పరిణామాలు ప్రజలు చూస్తున్నారు!**
**అసలు మా నియోజకవర్గంలో**
**మీ అనుచరుల పెత్తనం ఏమిటి? ఎంపీ వారు!**
**మా నియోజకవర్గంలో రేషన్ మాఫియా ఎవరు ? వీరికి సహకరించే అధికారులు ఎవరు?**
**మట్టి మాఫియా ఎవరు ? ఒక జర్నలిస్టుగా ఒక పౌరుడిగా అక్రమాలని అడ్డుకుంటే!**
**అవినీతి,అక్రమాలపై,స్పందించని అధికారుల తీరు!ఈ అవినీతి అక్రమార్కులపై!**
**చర్యలు తీసుకునేది ఎవరు బహిరంగ చర్చలకు రండి!**
**నియోజకవర్గ ప్రతిపక్ష-ప్రజా పక్ష నేత-మెహర్ బాబా**
**తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా**





**నివాస్ న్యూస్:అక్టోబర్,29**

తిరువూరు నియోజవర్గంలో గత కొన్ని రోజుల నుండి ఎంపీ-ఎమ్మెల్యే వర్గం అనుచరులు ఎవరు ఇష్టం వచ్చినట్టు వారు విమర్శలు చేసుకుంటూ ఉంటే ఈ నియోజకవర్గ ఎంపీ-ఎమ్మెల్యేలు వాటిని చూస్తూ శునకానందం పొందుతున్నారని నియోజకవర్గ ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత,మెహర్ బాబా ఆరోపించారు.

అయ్యా ఎంపీ ఎంపీ వారు

గత వైయస్సార్ ప్రభుత్వములో విఆర్ఓ ఉన్న ఒక అధికారిని మీకు ఎంపీ సీటు ఖరారు అయినప్పుడే ఒప్పందాలతో ఉండి.

ఈ కూటమి ప్రభుత్వం గెలుపు తర్వాత

ఆ విఆర్ లో ఉన్న ఒక అధికారికి తిరువూరు సర్కిల్లో పోస్ట్ ఏపించింది మీరు కాదా ? ఇప్పుడు నియోజకవర్గం లో జరుగుతున్న రేషన్ మాఫియా విషయం మీకు తెలియదా ? సమాధానం చెప్పాలి!

లేకుంటే తిరువూరు నడిగడ్డపై మీవారు గానీ.మీరు గానీ వివరణకు వస్తే అక్రమ రేషన్ రేషన్ మాఫియా పై పూర్తి వివరాలు తిరువూరు నియోజవర్గ ప్రజల ముందు నేనే వినిపిస్తాను ! వారిపై వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోగలరా ? అని నియోజకవర్గ ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత,మెహర్ బాబా ప్రశ్నించారు.

అయ్యా ఎమ్మెల్యే వారు

మీ గెలుపు తర్వాత నియోజకవర్గం లో జరుగుతున్న మొదటి ప్రజా దర్బార్ లో అక్రమ రేషన్ మాఫియాను ఒక జర్నలిస్టుగా అడ్డుకున్నప్పుడు నాపై దాడి చేయించింది.

ఆ ఎంపీ నియోజకవర్గం లోకి పోస్ట్ చేయించి తీసుకొచ్చిన ఒక సర్కిల్ లో ఉన్న అధికారి

అవినీతిపరులైన అధికారుల గురించి ప్రజాదర్బార్లో ఫిర్యాదు చేస్తే ఆ రోజు మీరు ఆ అవినీతిపరులైన అధికారులను సమర్థించారు.

అదేవిధంగా తిరువూరులో ఒక సబ్ షీటర్,హనీట్యాప్ ర్,బ్లాక్ మెయిలర్,తో జర్నలిస్ట్ అయిన నాపై గత వైసిపి ప్రభుత్వం నాయకులు సమాజాన్ని రక్షించవలసిన కొందరు రక్షకబటులు జర్నలిస్టులను నాపై దాడి చేసి హతమార్చాలని చూసిన నేపథ్యంలో ప్రజాదర్బార్లో విషయాన్ని మీకు చెబితే అవినీతి పళ్ళను మీ యనుకుమాలే సెక్యూరిటీగా పెట్టుకున్న మీరు.

కొండ పర్వ ఏరియాల్లో టిప్పర్లతో అక్రమ మట్టి తోలకాలు మీ అనుచరుల తోనే అక్రమ తూలకాలు తోలినట్లుగా ఆరోపణలు లేకపోలేదు.

గోపాలపురం ఏరియాలో అక్రమ మట్టి తోలకాల విషయంలో జనసేన పార్టీకి చెందిన ఒక చోట నాయకుడు అక్రమ మట్టితోలకపై ఆరోపణలు చేశాడు ఆ విషయంపై కూడా మీరు ఏనాడూ స్పందించలేదు.

ఇప్పుడు నియోజవర్గంలో చాలామంది ఎంపీపీ-ఎమ్మెల్యే కి వాటాలు కుదరక ఒకరిపై ఒకరు వారి లోపాలను ఎత్తి చూపిచ్చుకుంటున్నారంటూ విమర్శలు గప్పుతున్నారు.

ఈ విమర్శల నుండి మీ ఇరువురు నిర్ధారించుకోండి బయటికి రండి.

అయ్యా ఎమ్మెల్యే వారు

మా నియోజకవర్గంలోకి మీరు వచ్చిన దగ్గర నుండి అన్ని విషయాలలో సహకరించేవారు సామాజిక చిన్న నాయకులు మీకు గాని మీ అనుచరులకు గాని కనిపించరు.

అదేవిధంగా ప్రజలకు.ప్రభుత్వానికి వారదులుగా నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులు కూడా మీకు కనిపించరు పనికిరారు అబద్ధాలు చెప్పి షోయింగ్లు చేసి మీ వద్ద లక్షలు గుంజి నీకు వ్యతిరేకంగా పనిచేసే వారు మాత్రమే మీకు కనిపిస్తారు.

ఇకనైనా మీయనుకుమాల మీకోసం నమ్మకంగా పనిచేసే చోట నాయకులకు ప్రభుత్వానికి ప్రజలకు నిజాయితీగా వారధిగా పని చేసే నిజమైన జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇస్తూ మాలాంటి వారికి సహకరించాలని.నియోజకవర్గ ప్రతిపక్ష,ప్రజాపక్ష నేత,మెహర్ బాబా తెలిపారు.

# అంగన్వాడీ నియామకాల ప్రక్రియ వేగవంతం

**సుప్రీం కోర్టు స్టేను తొలగించుకునేలా చట్టపరమైన చర్యలు ప్రారంభించాలని మంత్రి సీతక్క ఆదేశాలు**
**లా సెక్రటరి, పీఆర్సీ చైర్మన్ తో సమావేశమైన మంత్రి సీతక్క**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. నియామకాలకు ఆటంకంగా ఉన్న సుప్రీం కోర్టు స్టేను వెకేట్ చేయించేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమయంలో నియామకాలకు ఆటంకంగా ఉన్న సుప్రీం కోర్టు స్టేను వెకేట్ చేయించేందుకు తగిన చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం నాడు లా సెక్రటరీ బీ. పాపిరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్, పీఆర్సీ చైర్మన్ ఎన్. శివశంకర్లతో మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. అంగన్వాడీల నియామకాల్లో ఎదురవుతున్న న్యాయ చిక్కులపై చర్చించారు. న్యాయ చిక్కులను అధిగమించే దిశలో వారి సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. సమావేశంలో శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా పాల్గొన్నారు. రాష్ట్రంలో సుమారు 14 వేల వరకు అంగన్వాడీ ఖాళీలుండగా, వాటి భర్తీపై గతంలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసిన సంగతి తెలిసిందే. ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్, హెల్పర్ పోస్టులను ఎస్టీలకు రిజర్వ్ చేసిన ప్రభుత్వం, చిన్నారులు తమ మాతృభాషలో నేర్చుకోవడం సులువవుతుందన్న ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ రిజర్వేషన్లు 50 శాతం మించిపోవడంతో, కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో స్టేను వెకేట్ చేయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా లా సెక్రటరీ పాపిరెడ్డికి మంత్రి సీతక్క సూచించారు. రిక్రూట్‌మెంట్, సర్వీస్ రూల్స్‌లో నిపుణుడైన ఎన్. శివశంకర్ సలహాలతో ముందుకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. అయితే మంత్రి సీతక్క ఆదేశాలతో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు..ఇప్పటికే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పర్యటించి అంగన్వాడీ రిక్రూట్‌మెంట్ విధానాన్ని అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు. ఆ రాష్ట్రాల్లో అంగన్వాడీ పోస్టులు ప్రభుత్వ సర్వీస్ కిందకు రాకపోవడం వలన సబార్డినేట్ సర్వీస్ రూల్స్ వర్తించవని, దీంతో




రిజర్వేషన్లు 50 శాతం పరిమితి వర్తించదని అధికారులు వివరించారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో అంగన్వాడీ పోస్టులు ఎస్టీలకే రిజర్వ్ చేసిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి అనుగుణంగా తెలంగాణలోనూ అదే విధానాన్ని అవలంబించి సుప్రీం కోర్టు స్టేను వెకేట్ చేయించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు సుప్రీం కోర్టులో వెకేట్ పిటిషన్ దాఖలు చేసి, స్టేను తొలగించుకునే చర్యలు వెంటనే ప్రారంభించాలని సూచించారు. సుప్రీం కోర్టు స్టేను తొలగించుకునేందుకు చట్టపరమైన చర్యలు ప్రారంభించి, 10 రోజుల్లో నియామక ప్రక్రియకు మార్గం సుగమం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేసే దిశలో కొత్త నియమాకాలు దోహద పడుతాయని..అందుకే అంగన్వాడీల నియమాకాలను సత్వరం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు...

# బాలికల బాత్రూములో సీక్రెట్ కెమెరాలు పెట్టిన అటెండర్ పై పోక్సో కేసు

**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 28**

ప్రభుత్వ పాఠశాలలోని బాలికల బాత్రూములో సీక్రెట్ కెమెరాలు పెట్టిన అటెండర్ పై పోక్సో కేసు.. సస్పెన్షన్ వేటు పాఠశాలలో జరిగిన పలు కార్యక్రమాల ఫొటోలను సైతం చిత్రీకరించి.. ఏఐతో విద్యార్థినుల ఫొటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసిన అటెండర్ యాకుబ్ భాషా వాటిని చూపించి బ్లాక్ మెయిల్ చేస్తూ ఆరుగురు బాలికలపై లైంగిక వేధింపులు కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాలలోని ప్రభుత్వ పాఠశాలలోని బాలికల బాత్రూములో సీక్రెట్ కెమెరా అమర్చిన అటెండర్ యాకుబ్ రెండేళ్లుగా వీడియోలు, ఫోటోలు తీస్తున్న యాకుబ్ వారం క్రితం బాత్రూములో ఓ పరికరాన్ని గమనించి తల్లిదండ్రులకు చెప్పిన కొందరు విద్యార్థినులు అధికారుల విచారణ అనంతరం నిందితుడు యాకుబ్ పై పోక్సో కేసు నమోదు చేసి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ



# మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి మంత్రి. వాకిటి శ్రీహరి కి వినతి పత్రం అందజేత

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ,తో కలిసిన బృందం డాక్టర్ వాకిటి శ్రీహరి, కి పశు సంవర్ధక శాఖ,మత్స్యశాఖ,క్రీడలు,డైరీ,యువజన సర్వీసులు,మంత్రివర్యులు,గౌ,, మెట్టు సాయి కుమార్, మత్స్య శాఖ రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ కు మీనిష్టర్ కోటర్స్ లో కలిసి రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలపై 17 డిమాండ్ల కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



ఆర్య!

తెలంగాణ రాష్ట్రంలో నేటికీ మత్స్య వృత్తిపై ఆధారపడి సుమారు పది లక్షల మత్స్యకార కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి, రాష్ట్రంలో సుమారు 5500 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4 లక్షల 90 వేల మంది మత్స్య సహకార సంఘాల సభ్యులుగా ఉన్నారు.తెలంగాణలో భూముల రేట్లు విపరీతంగా పెరిగిపోవడం వలన రాష్ట్రవ్యాప్తంగా భూ దందాలు రియల్ ఎస్టేట్ మాఫియా పెద్ద ఎత్తున చెరువులు కుంటలు జల వనరులు నదీ పరివాహక ప్రాంతాల భూములను కబ్జాలు చేస్తున్నారు, మరోవైపు పారిశ్రామిక అభివృద్ధి పేరుతో పట్టణాల నుండి వస్తున్న రసాయనిక డ్రైనేజీ నీరు మొత్తం చెరువులు కుంటల్లో కలువడం వల్ల మత్స్య సంపద మొత్తం అంతరించిపోతుంది, తద్వారా అనేక రకాల జలచరాలు మత్స్య సంపద అంతరించిపోతుంది,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జలవనరులు చెరువులు కుంటలు నదీ పరివాహక ప్రాంతాల భూములను సాటిలైట్ ద్వారా సర్వే చేయించి పూడికలు తీయించి ఫెన్సింగ్ వేయాలి, జలవనరులను కబ్జాలు కాలుష్యం నుండి కాపాడి మత్స్య వృత్తిని కాపాడాలని టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.

గత ప్రభుత్వంలో చేప రొయ్య పిల్లల పంపిణీలో భారీ అవినీతి జరిగింది, మత్స్యకార సొసైటీ అకౌంట్లో నగదు జమ చేయాలని మత్స్య కార సంఘాలు ఎన్ని వినతిపత్రాలు ఎన్ని ఆందోళన చేసినా కమిషన్లకు లంచాలకు అలవాటు పడ్డ, ఆశపడ్డ పాలకులు టెండర్ల ద్వారా దళారీల ద్వారా చేప పిల్లల పంపిణీ చేశారు, గత పది సంవత్సరాలుగా ఉచిత చేప పిల్లల పంపిణీ పై న్యాయ విచారణ జరిపించి బాధితులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది,అదే విదంగా ఈ సంవత్సరం ఇచ్చే ఉచిత చేప రొయ్య పిల్లలు మత్స్యకారులకు నాణ్యమైన సైజులో క్వాంటిటీ ఉండే విదంగా పారదర్శికంగా పంపిన చేయాలని కోరుతున్నాము.

గత టిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సం. ఎన్నికలకు ముందు ఎన్సిడిసి. నుండి తెచ్చిన 1000 కోట్ల రూపాయల రుణాలను ఈ ఐదు సంవత్సరాలు కాలం గడిపి భారీ ఎత్తున అవినీతితో సంక్షేమ పథకాలు అమలు చేశారు.కేంద్ర ప్రభుత్వం ఎన్సీడీసీ రుణాలు నిలిపివేసింది రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ద్వారా ఎన్ సి డి సి రుణాలు మత్స్య సహకార సంఘాలకు నేరుగా ఆర్థిక సాయం అందించాలి, సంక్షేమ పథకాలను పారదర్శకత్వంతో అవినీతి లేకుండా అమలు చేయాలి,నేటికీ వందలాది మంది వృత్తి ప్రమాదంలో చనిపోయి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానం ఎక్స్‌గ్రేషియో ఇన్సూరెన్స్ అందక దిక్కుతోచని పరిస్థితుల్లో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాయి. పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేషియో బాధితులకు ప్రత్యేక ప్యాకేజీ ద్వార వెంటనే ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలి.33 జిల్లాలకు జిల్లా మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు జరపాలి, రాష్ట్ర, జిల్లా ఫెడరేషన్ల కు నామినేటెడ్ పోస్ట్ ద్వారా చైర్మన్ లను ఎన్నిక చేసి తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్యలను నిర్వీర్యం చేస్తున్నారు. వెంటనే అన్ని జిల్లాలకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఎన్నికలు జరిపి. తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరపాలని,లేదంటే ఇపుడు ఉన్న జిల్లా చీఫ్ ప్రమోటర్లను కొనసాగించాలని తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ కోరుతుంది.

ఈ క్రింది సమస్యలు పరిష్కరించి తెలంగాణలో మత్స్యకారుల న్యాయం చేయాలని కోరుతున్నాం...

ప్రతి మత్స్య సొసైటీకి జల వనరులకు సరిపడేంత నాణ్యమైన ఉచిత చేప, రొయ్య పిల్లలను పంపిణీ చేయాలి, పంపిణీలో తేడా వస్తే ఆ సంస్థలను బ్లాక్ లిస్టులో పెట్టి చర్యలు తీసుకోవాలి. లేదా నగదు సొసైటీ అకౌంట్లో జమచేయాలి.

మత్స్య పరిశ్రమ అభివృద్ధి, మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో రూ.5000 కోట్లు నిధులు కేటాయించి ఖర్చు చేయాలి.

ప్రతి మత్స్యకార సొసైటీకి, మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీకి మరియు మహిళా మత్స్య సొసైటీకి 10 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందించి సొసైటీలు స్వతంత్రంగా వృత్తి వ్యాపారం చేసు కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారం అందించాలి.

కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన ఎన్ సి డి సి/ఎన్ ఎఫ్ డి బి ల ద్వారా రుణాలును పునరుద్దరణ ప్రతి సం, 1000 కోట్ల రూ/- 64 రకాల సంక్షేమ పథకాలు 90% సబ్సిడీతో అందించాలి,

మత్స్యకారుడు లేదా మత్స్య మహిళా మరణిస్తే తక్షణ ఆర్థిక సహాయం వారం రోజుల్లో లక్ష రూపాయలు తీవ్ర గాయాలు అయితే 50,000 ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలి.

సహజంగా మత్స్యకారుడు/మత్స్య మహిళ మరణిస్తే ఇన్సూరెన్స్ ఎక్స్‌గ్రేషియోలను సులభతరంగా పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలి,

50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులందరికీ ప్రతినెల 5000 రూపాయల వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలి,

ప్రతి మత్స్యకారుడు మత్స్య మహిళలకు వ్యక్తిగతంగా వృత్తినిర్వహణ వ్యాపార అభివృద్ధి కోసం 80% సబ్సిడీతో ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహకారం అందించాలి.

మహిళా మత్స్య మిత్ర గ్రూపులను పునరుద్దరించి వాటికి ఋణాలు 5 లక్షలు రూ. ఇవ్వాలి.

ప్రతి జిల్లాలో రిజర్వాయర్ పెద్ద ట్యాంకులను బేస్ చేసుకుని కనీసం జిల్లాకు ఒక చేప రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలి.ఇప్పటికే శిథిలావస్థథితిలో ఉన్న కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ చేప పిల్లల విత్తన క్షేత్రాలకు 100 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేయాలి. వాటికి తగిన సిబ్బందిని నియమించాలి.

నదులు రిజర్వాయర్లు చెరువులు కుంటల భూములను కబ్జాలు కాలుష్యం నుండి కాపాడాలి. సాటిలైట్ ద్వారా సర్వేలు చేయించి కంపచెట్లు తొలగించి పుడికలు తీయించి ఫెన్సింగ్ వేయాలి కబ్జాలు కాలుష్యం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.

నదులు రిజర్వాయర్లు చెరువులు కుంటలు జల వనరుల భూముల్లో సేద్యం చేసుకునే హక్కులు స్థానిక మత్స్య సొసైటీకే ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలి.

13. 50 కుటుంబాలు నివాసం ఉన్న ప్రతి మత్స్యకార గ్రామంలో 10 గుంటల భూమి కేటాయించి, 20 లక్షల రూపాయలతో సామాజిక కమ్యూనిటీ భవనాన్ని నిర్మించాలి.

ప్రతి జిల్లా కేంద్రంలో లేదా ప్రతి నియోజకవర్గం లోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ లో 1 ఎకరం స్థలంలో 5 కోట్ల రూపాయలు, ప్రతి మండల కేంద్రల్లో 50 లక్షలతో శాశ్వత హోల్ సెల్.రిటైల్ చేపల మార్కెట్లు నిర్మించి, ప్రజలకు పోష్టికాహారం మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పించాలి

.మత్స్యకార మహిళలకు మరియు యువతకు ప్రత్యేక శిక్షణ ఆర్థిక సహకారం ఇచ్చి చేపల వంటకాలు చేపల పచ్చళ్ళు) ప్రతి టూరిజం కేంద్రాల వద్ద ఫిష్ ఫుడ్ కోర్టులు స్టాల్స్ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలి.


గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులు కుంటలు జలవనరులలో ఉన్న గుర్రపుడెక్క ఆకు, కంపచెట్లను తొలగించడం, చెరువులు మత్తళ్లు అలుగులు రిపేర్లు, నిర్మాణం, జలవనరుల అభివృద్ధి చేయాలి. తద్వారా మత్స్యకార యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.

మత్స్య సహకార సంఘాల పరిధిలో ఉన్న జల వనరులు,చెరువు కుంటలల్లో ప్రకృతి వైపరీత్యాలతో చేపలు చనిపోతే ఇన్సూరెన్స్ ఎక్స్ గ్రేషియా అమలు చేసి నష్ట పరిహారం చెల్లించాలి, ఆర్థిక సాయం చెయాలి,

# మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ .

**మొంథా తుపాను నేపథ్యంలో ఇవాళ, రేపు అప్రమత్తంగా ఉండాలి .**
**లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అందుబాటులో ఉండాలి .**
**తుఫాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28 మొంథా తుపాను రాష్ట్రంపై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది ఇవాళ రాత్రికి తుపాను తీరం దాటుతుంది . కృష్ణ, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరులో భారీ వర్షాలు పడే అవకాశం . ఎన్డీఏ శ్రేణులు ప్రజలను అప్రమత్తం చేయాలి . పరిస్థితి తీవ్రతను మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం . ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాం . ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం వృద్ధులు, పిల్లలు, గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి . చెట్లు, స్తంభాలు కూలినా యుద్ధప్రాతిపదికన తొలగించే ఏర్పాట్లు




. ఎస్ డి ఆర్ ఎఫ్ ఎన్ డి ఆర్ ఎఫ్, సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించాం . ప్రతి గంటకు బులెటిన్ విడుదల చేస్తాం దాదాపు 39 నియోజకవర్గాల్లో వర్ష ప్రభావం ఉంటుంది . : సీఎం చంద్రబాబు

# అంగన్వాడీ నియామకాల ప్రక్రియ వేగవంతం

## సుప్రీం కోర్టు స్టేను తొలగించుకునేలా చట్టపరమైన చర్యలు ప్రారంభించాలని మంత్రి సీతక్క ఆదేశాలు లా సెక్రటరి, పీఆర్సీ చైర్మన్ తో సమావేశమైన మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. నియామకాలకు ఆటంకంగా ఉన్న సుప్రీం కోర్టు స్టేను వెకేట్ చేయించేందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమయంలో నియామకాలకు ఆటంకంగా ఉన్న సుప్రీం కోర్టు స్టేను వెకేట్ చేయించేందుకు తగిన చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం నాడు లా సెక్రటరీ బీ. పాపిరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్, పీఆర్సీ చైర్మన్ ఎన్. శివశంకర్‌లతో మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. అంగన్వాడీల నియామకాల్లో ఎదురవుతున్న న్యాయ చిక్కులపై చర్చించారు. న్యాయ చిక్కులను అధిగమించే దిశలో వారి సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. సమావేశంలో శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా పాల్గొన్నారు. రాష్ట్రంలో సుమారు 14 వేల వరకు అంగన్వాడీ ఖాళీలుండగా, వాటి భర్తీపై గతంలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసిన సంగతి తెలిసిందే. ఏజెన్సీ ప్రాంతాల్లో టీచర్, హెల్పర్ పోస్టులను ఎస్టీలకు రిజర్వ్ చేసిన ప్రభుత్వం, చిన్నారులు తమ మాతృభాషలో నేర్చుకోవడం సులువవుతుందన్న ఉద్దేశంతో ఆ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ రిజర్వేషన్లు 50 శాతం మించిపోవడంతో, కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో స్టేను వెకేట్ చేయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా లా సెక్రటరీ పాపిరెడ్డికి మంత్రి సీతక్క సూచించారు. రిక్రూట్‌మెంట్, సర్వీస్ రూల్స్‌లో నిపుణుడైన ఎన్. శివశంకర్ సలహాలతో ముందుకు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. అయితే మంత్రి సీతక్క ఆదేశాలతో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు..ఇప్పటికే కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పర్యటించి అంగన్వాడీ రిక్రూట్‌మెంట్ విధానాన్ని అధ్యయనం చేసి నివేదిక సమర్పించారు. ఆ రాష్ట్రాల్లో అంగన్వాడీ పోస్టులు ప్రభుత్వ సర్వీస్ కిందకు రాకపోవడం వలన సబార్డినేట్ సర్వీస్ రూల్స్ వర్తించవని, దీంతో రిజర్వేషన్లు 50 శాతం పరిమితి వర్తించదని అధికారులు వివరించారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏజెన్సీ ప్రాంతాల్లో అంగన్వాడీ పోస్టులు ఎస్టీలకే రిజర్వ్ చేసిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి అనుగుణంగా తెలంగాణలోనూ అదే విధానాన్ని అవలంబించి సుప్రీం కోర్టు స్టేను వెకేట్ చేయించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ మేరకు సుప్రీం కోర్టులో వెకేట్ పిటిషన్ దాఖలు చేసి, స్టేను తొలగించుకునే చర్యలు వెంటనే ప్రారంభించాలని సూచించారు. సుప్రీం కోర్టు స్టేను తొలగించుకునేందుకు చట్టపరమైన చర్యలు ప్రారంభించి, 10 రోజుల్లో నియామక ప్రక్రియకు మార్గం సుగమం చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేసే దిశలో కొత్త నియమాకాలు దోహద పడుతాయని..అందుకే అంగన్వాడీల నియమాకాలను సత్వరం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు...

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే ప్రాణ నష్టం ఉండకూడదు!



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

1328 గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాం వచ్చే 15 రోజుల్లో ప్రసవాలకు దగ్గరగా ఉన్న 3,465 మంది గర్భిణీలను హాస్పిటళ్ళకు తరలించాం అన్ని సౌకర్యాలతో 1906 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసాం ఇప్పటికే విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాం మత్స్యకారులను వేటకు వెళ్ళకుండా నిషేధం విధించాం 11 NDRF, 12 SRDF టీమ్ లు సిద్ధంగా ఉన్నాయి

అవసరమైతే ఆర్మీని కూడా వాడుకుంటాం 145 వుడ్ కటింగ్ టీమ్స్ రెడీగా ఉన్నాయి.

# తుఫాను హెచ్చరిక తుఫాను 'మోంత' తీవ్రత

## ఈ సాయంత్రం/రాత్రికి కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

సైక్లోన్ 'మోంత' తీవ్ర తుఫానుగా కొనసాగుతోంది, దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలపై తీవ్రంగా ఉండనుంది. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

"ప్రస్తుత తుఫాను స్థితి

ప్రభుత్వం యొక్క 3వ తుఫాను బులెటిన్ (28-10-2025, 12:00 PM IST) ప్రకారం వివరాలు:

పేరు - తీవ్రత: తుఫాను 'మోంత' సైక్లోనిక్/తీవ్ర తుఫాను

స్థానం: ప్రస్తుతం కాకినాడకు దక్షిణ-ఆగ్నేయ దిశలో సుమారు 230 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది.

కదలిక: గంటకు సుమారు 15 కి.మీ. వేగంతో వాయువ్య/ఉత్తర-వాయువ్య దిశగా కదులుతోంది.

తీరం దాటే అంచనా (Landfall): ఇది ఈరోజు (అక్టోబర్ 28, 2025) సాయంత్రం/రాత్రి కాకినాడ చుట్టూ ఉన్న మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది.

గాలి వేగం: తదుపరి 6-12 గంటల్లో గంటకు 90-100 కి.మీ. వేగంతో, గరిష్టంగా 110 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

జిల్లాల వారీగా ప్రభావం అంచనా!

తదుపరి 3-6 గంటల్లో అత్యధిక ప్రభావం చూపగల అంచనా మరియు హెచ్చరికలు కింద ఇవ్వబడ్డాయి:

పశ్చిమ గోదావరి జిల్లాలో అత్యధికంగా 160.53 మి.మీ. వర్షపాతం, గంటకు 80.85 కి.మీ. గాలి వేగం, సముద్రంలో 3.16 మీ. ఎత్తు అలలు అంచనా వేయబడ్డాయి. ఈ జిల్లాకు ఎరుపు (RED) హెచ్చరిక జారీ చేయబడింది.

కృష్ణా జిల్లాలో 113.53 మి.మీ. వర్షపాతం, అత్యధికంగా గంటకు 94.3 కి.మీ. గాలి వేగం, 2.9 మీ. అలలు నమోదయ్యాయి. ఇక్కడ నారింజ (Orange) హెచ్చరిక అమలులో ఉంది.

కోనసీమ జిల్లాకు 48.54 మి.మీ. వర్షపాతం, గంటకు 80.23 కి.మీ. గాలి వేగం, 4.03 మీ. అలలు అంచనా వేశారు. ఇక్కడ ఎరుపు (RED) హెచ్చరిక జారీ చేయబడింది.

కాకినాడ జిల్లాలో 25.22 మి.మీ. వర్షం, గంటకు 70.85 కి.మీ. గాలి, 3.95 మీ. అలలు అంచనా వేశారు. ఈ జిల్లాకు కూడా ఎరుపు (RED) హెచ్చరిక అమలులో ఉంది.

విశాఖపట్నం జిల్లాలో 34.91 మి.మీ. వర్షం, గంటకు 66.13 కి.మీ. గాలి, 4.07 మీ. అలలు అంచనా వేశారు. ఇక్కడ ఎరుపు (RED) హెచ్చరిక జారీ చేయబడింది.

శ్రీకాకుళం/విజయనగరం సహా ఇతర జిల్లాలలో 43.81 మి.మీ. వర్షం, గంటకు 50.47 కి.మీ. గాలి, 4 మీ. అలలు అంచనా వేయబడ్డాయి. వీటికి ఎరుపు (RED) హెచ్చరిక వర్తిస్తుంది.

అత్యధిక వర్షపాతం పశ్చిమ గోదావరి (160.53 మి.మీ.) జిల్లాలో, అత్యధిక గాలి వేగం కృష్ణా (గంటకు 94.3 కి.మీ.) జిల్లాలో నమోదయ్యే అవకాశం ఉంది.

ప్రభుత్వ సన్నద్ధత మరియు చర్యలు

కంట్రోల్ సెంటర్లు: APSDMA & RTGS 24x7 పనిచేస్తున్నాయి, జిల్లా కంట్రోల్ సెంటర్లు కూడా చురుకుగా పర్యవేక్షిస్తున్నాయి.




బలగాల మోహరింపు: NDRF (11 బృందాలు), SDRF (12 బృందాలు), అగ్నిమాపక (145), బోట్లు (373) సిద్ధంగా ఉన్నాయి.

విద్యుత్: విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు త్వరిత ప్రతిస్పందన సిబ్బంది మరియు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు/జనరేటర్లు సిద్ధంగా ఉంచబడ్డాయి.

ఆరోగ్యం: 242 వైద్య శిబిరాలు, 108/104/102 అంబులెన్స్‌లు మరియు 283 RRTలు (Rapid Response Teams) అందుబాటులో ఉన్నాయి.

2101 పునరావాస కేంద్రాలు గుర్తించబడగా, 256 తెరవబడ్డాయి. 6,666 మందికి ఆశ్రయం కల్పించబడింది.

ప్రసవ తేదీకి 7 రోజుల కన్నా తక్కువ గడువు ఉన్న 3,361 మందికి పైగా గర్భిణీ స్త్రీలను తీరం దాటే ముందే ఆసుపత్రులకు సురక్షితంగా తరలించారు.

కేంద్రాలలో పిల్లలు, వృద్ధులు మరియు బలహీన వర్గాల వారికి వేడి భోజనం అందించడానికి కమ్యూనిటీ వంటశాలలు ప్రారంభించబడ్డాయి.

ప్రజలకు ముఖ్యమైన సూచనలు

మత్స్యకారులు తీరానికి సురక్షితంగా చేరుకోవాలి మరియు సముద్రంలోకి వెళ్లకూడదు.

అధిక గాలులు/వర్షాలు ఉన్న సమయంలో తీర ప్రాంత జిల్లాల్లో ప్రయాణాన్ని రద్దు చేసుకోండి.

లోతట్టు ప్రాంతాల నివాసితులు దగ్గరలో ఉన్న సైక్లోన్ షెల్టర్లకు తరలింపులో అధికారులకు సహకరించండి.

మొబైల్‌లను ఛార్జ్ చేయండి, తాగునీరు నిల్వ చేసుకోండి. ఇంట్లోకి నీరు వస్తే మెయిన్ పవర్‌ను స్విచ్ ఆఫ్ చేయండి.

APSDMA / RTGS/ జిల్లా కలెక్టర్ ఛానెల్‌ల నుండి మాత్రమే సమాచారాన్ని ధృవీకరించుకోండి.

అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు:

రాష్ట్ర నియంత్రణ గది (State Control Room): 1070

జిల్లా నియంత్రణ గది (District Control Room): 1077

పోలీస్ (Police): 112

అంబులెన్స్ (Ambulance): 108

అగ్నిమాపక దళం (Fire): 101

# చుంచు మాణిక్యాలు సమాజం కోసం వెలిగే దీపాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

అడవిలో అన్నలు
మన కనుసన్నలు!
ప్రజల చెమటతో పుట్టిన పోరాట వీరులు,
వారి త్యాగాల పరంపరే ఈ నేల త్యాగాలు.
చాలా కాలంగా మనం గమనిస్తున్నాం ఒ
వీరిమధ్య విభజన, ప్రజల్లో ఆవేదన!
కొందరు అడవిలో పోరాటం చేస్తుంటే,
మరికొందరు అర్బన్ కాంక్రీటు అడవుల్లో
ప్రజల హక్కుల కోసం శబ్దం చేస్తున్నారు.
లమీలో మీరే ఆగమాగం ,
ఇద్దరికీ అవమానం!
అడవిలో అంతరాలు ఎవరి మంతనాలో?
ఆశన్న మల్లోజులను కొనసాగనివ్వండి ఒ
వ్యూహం మారినా, పోరాటం ఆగలేదు!
ఆయుధాలు అక్కడే వదిలేస్తే బాగుండేది,
అయితే లోగుట్టు ఏమిటో
పెరుమాళ్ళకే రహస్యం!
కాలమే దీనికి ఖచ్చితమైన పరిష్కారం ,
కానీ కర్తవ్య భావమే మన సంప్రదాయం .
భారతమాత పుత్రులు
విభిన్న మార్గాలు, కానీ ఒకే లక్ష్యం!
ఎవరి సేవ వారిదే ఒ
ప్రజల కోసం, ప్రజల కోసం మాత్రమే!
ఇప్పుడు సమాజానికి ఆటంకం కలిగించే
ప్రతి బానిస బతుకును అడ్డుకోవాల్సిన సమయం.
మన జీవితాలు వెలగాలంటే
మన బంధాలు, మన భయాలు,
మన మూఢనమ్మకాలు చీల్చేయాలి.



శ్రీశ్రీ చెప్పినట్లుగా
"భయమే మన బంధం,
దానిని విరిచితే స్వేచ్ఛ మన సొంతం!"
వేమన హెచ్చరించినట్లుగా
"చిన్నచిన్న దోషములు చేర్చితే పర్వతమవున్,
పాపములు చేర్చితె పాతకమవున్!"
ఇదే "చుంచు మాణిక్యాలు"
ప్రజల బాటలో వెలిగే అగ్ని దీపాలు,
న్యాయం కోసం, సమానత్వం కోసం,
భవిష్యత్తు బంగారమై వెలగడానికి
మనలోని భయాన్ని బెదిరించాల్సిందే!
ప్రజల కోసం పుట్టినవారు
ప్రజల మధ్యే ఉండాలి,
అది చుంచు మాణిక్యాల సత్యం!

# నిషేధిత మావోయిస్టు అనుబంధ సికాస కార్యదర్శిగా వ్యవహరించిన బండి ప్రకాష్ లొంగుబాట పట్టారు

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ఆయన లొంగిపోయారు. బండి ప్రకాష్ స్వస్థలం మందమర్రి. మందమర్రిలోని పోచమ్మ ఆలయం ఏరియాకు చెందిన సింగరేణి కార్మికుడు బండి రామారావు, అమృతమ్మ దంపతుల రెండో కుమారుడైన ప్రకాశ్.. 1982-84 మధ్య అప్పటి పీపుల్స్ వార్ అనుబంధ విద్యార్థి విభాగమైన రాడికల్ స్టూడెంట్ యూనియన్? (%=ాఖ%) 'గ్రామాలకు తరలండి' కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. సింగరేణి కార్మిక సమాఖ్య(సికాస) ఆవిర్భావం తరువాత అందులో మిలిటెంటుగా పనిచేశారు. 1984 నవంబర్?లో మందమర్రికి చెందిన ఏఐటీయూసీ లీడర్ వీటీ అబ్రహం హత్య కేసులో అరెస్టై జైలు జీవితం గడిపారు. ఆ తర్వాత వరంగల్? జైలు నుంచి ఆదిలాబాద్ సబ్ జైలుకు తరలించగా పీపుల్స్?వార్ నేతలు నల్లా అదిరెడ్డి, హుస్సేన్, ముంజం రత్నయ్యతో కలిసి జైలు నుంచి తప్పించుకున్నారు. కొంతకాలానికి బయటకు వచ్చి హేమను పెండ్లి చేసుకొని సాధారణ జీవితం గడిపారు. తిరిగి హైదరాబాద్?లో అరెస్టు అయిన ఆయనకు చర్లపల్లి జైలులో పీపుల్స్ వార్ అగ్రనేత శాకమూరి అప్పారావు తదితరులతో ఏర్పడిన పరిచయంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) పునరుద్ధరణ బాధ్యతను మావోయిస్టు పార్టీ ఆయనకు అప్పగించింది. ఇందులో భాగంగా రిక్రూట్‌మెంట్ కూడా నిర్వహించారు. అనేక కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మావోయిస్టులతో శాంతిచర్చల నేపథ్యంలో ఆసిఫాబాద్ సమీపంలోని మోవాడ్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రకాశ్ అధ్యక్షత వహించారు. అయితే శాంతి చర్చలు విఫలమవడంతో మళ్లీ అజ్ఞాతంలో వెళ్లారు. కాగా, వయస్సు మీదపడటంతో పాటు షుగర్ వ్యాధితో బాధ పడుతున్న ఆయన అనారోగ్య సమస్యలతో లొంగిపోవాలని నిర్ణయించుకున్నట్టు తెలస్తున్నది. ఆయనపై తెలంగాణ ప్రభుత్వం రూ. 25లక్షల రివార్డు ప్రకటించింది



# నవంబర్ 1 నుంచి ఆధార్ రూల్స్ మారుతున్నాయి! ఇకపై ఇంటినుంచే

హైదరాబాద్ నివాస్ న్యూస్

అక్టోబర్ 28 ఆధార్ సంస్థ UIDAI నవంబర్ 1 నుంచి కొన్ని కొత్త రూల్స్ అమలు చేయనుంది. ఇందులో భాగంగా ఇంటి నుంచే ఆధార్ కార్డుకు సంబంధించిన వివరాలు అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ సెంటర్ల వద్ద క్యూలో నిల్చొనే పని లేకుండా అప్‌డేటింగ్ ప్రాసెస్ ఇప్పుడు సింపుల్ అయింది. మీ పేరు, చిరునామా, పుట్టిన తేదీ లేదా మొబైల్ నంబర్.. ఇలా ప్రతిదీ ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. దీంతోపాటు మరికొన్ని రూల్స్ కూడా మారబోతున్నాయి. అవేంటంటే..

గవర్నమెంట్ ఐడీ ఉపయోగించి..

ఆధార్ లో ఏవైనా కరెక్షన్స్ చేసుకోవాలంటే.. దానికోసం మీరు ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లాల్సి ఉండేది. ఇప్పుడు, మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్‌లో చేయవచ్చు. కార్డుదారులు తమ వివరాలు మార్చుకోవడం కోసం ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఉపయోగించాల్సి ఉంటుంది. పాన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం వంటి అధికారిక ప్రభుత్వ పత్రాలు సాయంతో మీరు మీ ఆధార్ వివరాలను అప్ డేట్ చేసుకోవచ్చు. అలాగే అప్ డేట్ ఛార్జీలు కూడా కొన్ని మారాయి.




పేరు, చిరునామా లేదా మొబైల్ నంబర్ అప్ డేట్ కి రూ. 75

వేలిముద్రలు, ఐరిస్ స్కాన్ లేదా ఫొటో అప్ డేట్ కి రూ. 125

5 నుండి 7 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు, 15 నుండి 17 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ అప్ డేట్ ఉచితం.

ఆధార్ రీప్రింట్ అభ్యర్థనలకు రూ. 40

ఆధార్%-% పాన్ లింక్

నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ తమ పాన్ కార్డుని ఆధార్ కార్డుతో లింక్ చేయాలి. ఈ ప్రాసెస్ డిసెంబర్ 31, 2025 కల్లా పూర్తి చేయాలి. ఒకవేళ లింక్ చేయకపోతే జనవరి 1, 2026 నుండి పాన్ కార్డ్ చెల్లదు.

ఈజీ కేవైసీ

నవంబర్ 1 నుంచి కేవైసీ ప్రాసెస్ చాలా ఈజీ అవ్వనుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలకు కెవైసీ(%ఖ్జ%) చేయడానికి ఇక నుంచి ఆధార్ నెంబర్ సరిపోతుంది. ఆధార్ నెంబర్ ఉపయోగించి ఓటీపీ ద్వారా ధృవీకరించి కెవైసీ పూర్తి చేయొచ్చు. అలాగే వీడియో కన్ఫర్మేషన్ లేదా ఫేస్ టు ఫేస్ వెరిఫికేషన్ ద్వారా కూడా కేవైసీ పూర్తి చేయొచ్చు

## ఇద్దరి అంగీకారంతో జరిగిన లైంగిక క్రియ నేరం కాదు కర్ణాటక హైకోర్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28**

కర్ణాటక హైకోర్టు తాజాగా ఓ సంచలన తీర్పు ఇచ్చింది. పరస్పర సమ్మతితో జరిగే లైంగిక క్రియ నేరం కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. డేటింగ్ యాప్లో పరిచయమైన యువకుడు తనను ఓయో రూమ్కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడని ఒక మహిళ ఇటీవల ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇద్దరి అంగీకారంతో జరిగిన లైంగిక క్రియ నేరం కాదని స్పష్టం చేస్తూ, నిందితుడిపై దాఖలైన ఎఫ్ఎఆర్ను రద్దు చేయాలని ఆదేశించారు.

# నిద్రలోనే సజీవదహనం...?

## పేపర్ ఫిట్‌నెస్ పత్రాలకే పరిమితమా..?
## ఆర్టీవో నిర్లక్ష్యమా, ట్రావెల్స్ యజమానుల లాభ దాహమా..?"
## చుంచు కుమార్అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28:**

కర్నూల్ బస్సు దుర్ఘటనలో 19 ప్రాణాల బలి – బాధితుల కుటుంబాల ఆవేదన, అధికారులు–యజమానులపై తీవ్ర ఆరోపణలు. ప్రభుత్వం తక్షణ సాయం, కఠిన చర్యలు చేపట్టాలని అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ డిమాండ్.

ఘోర దుర్ఘటన – సమాజాన్ని కుదిపిన శోకం

ఒక రాత్రి ప్రయాణం... ఎన్నో కుటుంబాల భవిష్యత్తును శాశ్వత చీకటిలో ముంచేసింది.

అక్టోబర్ 28 రాత్రి మల్కాజిగిరి పరిధిలో చోటుచేసుకున్న కర్నూల్ బస్సు దుర్ఘటనలో 19 మంది నిరపరాధులు సజీవదహనమై ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని కలచివేసింది.

ఈ ఘటనపై స్పందించిన అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్, బాధిత కుటుంబాలతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ %–% "ఇది కేవలం ప్రమాదం కాదు, ఇది అధికార యంత్రాంగం వైఫల్యం, వ్యాపార దాహానికి మానవ విలువలు బలైపోయిన ఘటన" అని ఆవేదన వ్యక్తం చేశారు.

సజీవదహనానికి కారణం – నిర్లక్ష్యమా, దాహమా..?

ప్రారంభ నివేదికల ప్రకారం ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నపుడు బస్సులో మంటలు చెలరేగాయి.

దీంతో బయటపడే అవకాశం లేకుండానే ప్రాణాలు పోయాయి.

ఇది సాధారణ ప్రమాదం కాదని, వాహన ఫిట్‌నెస్, డ్రైవర్ మద్యం పరీక్షలు, రాత్రి అనుమతులు వంటి విషయాల్లో తీవ్రమైన లోపాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.

బాధితుల కుటుంబాలు బోడుప్పల్ కార్యాలయంలో ఆవేదనతో అన్నారు –

"ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు కేవలం పేపర్ల కోసమేనా..?
తనిఖీలు పత్రాలపై సంతకాలకు మాత్రమేనా..?
ప్రాణాల విలువ డాక్యుమెంట్‌లతో కొలవచ్చా..?"

ఈ ప్రశ్నలు ప్రజల మనసును కదిలిస్తున్నాయి.

ప్రభుత్వ యంత్రాంగంపై విసురుతున్న బాణాలు

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు రాత్రి 9 గంటల తర్వాత పెద్దఎత్తున బయలుదేరుతున్నా,

వాహనాలు ఫిట్‌గా ఉన్నాయా..? డ్రైవర్లు మద్యం సేవించి ఉన్నారా..?

అన్నది తనిఖీ చేయాల్సిన బాధ్యత ఆర్టీవో అధికారులదే.

అయితే అధికారులు చూసన్నా చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని,

ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల లాభాల దాహానికి సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

"పత్రాలపై సంతకాలు కాదు – ప్రాణాలపై బాధ్యత కావాలి" చుంచు కుమార్

బాధ్యులపై చర్యలు – సమాజం కోరుతున్న 5 పాఠాలు

1. కఠిన తనిఖీలు: రాత్రి ప్రయాణాల సమయంలో ప్రతి బస్సుపై ఫిట్‌నెస్, డ్రైవర్ ఆల్కహాల్ పరీక్షలు తప్పనిసరి చేయాలి.
2. పారదర్శక రిజిస్ట్రేషన్: అన్ని ట్రావెల్స్ వివరాలు, ఇన్స్యూరెన్స్, ఫిట్‌నెస్ రికార్డులు ప్రజలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి.
3. కఠిన శిక్షలు: నిర్లక్ష్యానికి పాల్పడిన యజమానుల లైసెన్సులు రద్దు చేసి, పెద్ద మొత్తంలో జరిమానాలు విధించాలి.
4. ప్రజా ఫిర్యాదు హాట్‌లైన్: ప్రయాణికులు బస్సు లోపాలను వెంటనే తెలియజేయగల పౌర సదుపాయాలు ఏర్పాటు చేయాలి.
5. స్వతంత్ర విచారణ మండలి: ప్రభుత్వ ఆధ్వర్యంలో కాకుండా స్వతంత్ర సంస్థ ద్వారా విచారణ జరిపి, ఫలితాలను ప్రజలకు వెల్లడించాలి.

బాధితులకు మద్దతు – ప్రభుత్వ బాధ్యత

ప్రాణాలు తిరిగి రావు, కానీ బతికిన కుటుంబాలకు అండగా ప్రభుత్వం నిలవాలి.

తక్షణ ఆర్థిక సాయం, పిల్లలకు విద్యా సహాయం, మరియు పునరావాస పథకాలు తప్పనిసరి చేయాలని చుంచు కుమార్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా



కఠిన నిబంధనలు రూపొందించాలనీ,

రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

సమాజానికి పిలుపు – మానవత్వమే చట్టం

ఈ ఘటన ఒక హెచ్చరిక.

పత్రాల ఫిట్‌నెస్ కాదు, మనసుల ఫిట్‌నెస్ కావాలి.

చట్టం కంటే మానవత్వం ముందుకు రావలసిన సమయం వచ్చింది.

ప్రతి డ్రైవర్, ప్రతి యజమాని, ప్రతి అధికారి %–% "నా నిర్లక్ష్యం మరో ప్రాణం తీసుకోకూడదు" అనే బావనతో ముందుకు రావాలి.

"మనసు మెలకువ పుట్టకపోతే – చట్టం కూడా కాగితమే.
ప్రతి ప్రాణం పవిత్రమైన ప్రమాణం."

## పిల్లలను అమ్ముతాం అమ్మ తెలంగాణ టు ఆంధ్రా

### నిద్రవ్యవస్థలో అధికారులు ఈ దృశ్యాలు చూస్తే గుండె తరుక్కుపోతోంది.



**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 28**

అమ్మ చెల్లిని అమ్మొద్దు నీ కాళ్ళు మొక్కుతాం. నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలో శిశు విక్రయాలు. గిరిజన తండాలే టార్గెట్ గా దళారుల దందా. నల్గొండ జిల్లా నుంచి ఏపీకి గుట్టు చప్పుడు కాకుండా శిశు విక్రయాలు. తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తాండాకు చెందిన కొర్ర బాబు, పార్వతి అనే గిరిజన దంపతులకు నలుగురు ఆడపిల్లల సంతానం. నిన్న మూడు, నాలుగో సంతానంగా పుట్టిన ఇద్దరు చిన్నారులను దళారుల ద్వారా గుంటూరు జిల్లాకు చెందిన వారికి అమ్మిన తల్లితండ్రులు. చెల్లిని అమ్మొద్దు అంటూ తల్లి కాళ్ళ మీద పడ్డ ఇద్దరు అమ్మాయిలు. మూడు లక్షలకు కన్న బిడ్డను అమ్ముకున్న తల్లిదండ్రులు. నిన్న సాయంత్రం నాలుగు గంటలకు పెద్దవూర మండలం సమ్మక్క- సారక్క వద్ద శిశు విక్రయం.

# తెలంగాణలో వలస వ్యాపారుల ప్రభావం - ప్రజా ధర్మ పార్టీ డిమాండ్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28:**

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలి కాలంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వాణిజ్య వ్యాపారులు విస్తృతంగా స్థిరపడుతున్నారు. వ్యాపార నిమిత్తమనే పేరుతో వచ్చిన ఈ వలస వ్యాపారులు, స్థానిక తెలంగాణ ప్రజలపై ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ప్రభావం చూపుతున్నారని ప్రజా వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

వీరు నాసిరకం వస్తువులను ఆకర్షణీయంగా విక్రయిస్తూ తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, ఈ వలస వ్యాపారులు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు వంటి ముఖ్య పత్రాలను తెలంగాణ రాష్ట్రంలోనే పొందుతూ, ఇక్కడ శాశ్వతంగా స్థిరపడేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం.

దీంతో తెలంగాణ స్థానికుల వ్యాపార అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు మరియు రాజకీయ ప్రభావం కూడా క్రమంగా తగ్గిపోతుందనే భయం ప్రజల్లో నెలకొంది. ఈ పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల వ్యక్తులు తెలంగాణ రాజకీయాల్లో ఆధిపత్యం సాధించే అవకాశం ఉందని పలు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ మాట్లాడుతూ –

"తెలంగాణ ప్రజల హక్కులను రక్షించటం ప్రభుత్వ బాధ్యత. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన వ్యాపారులకు ఇక్కడ స్థానికత గుర్తింపు ఇవ్వకూడదు. వారికి ఆధార్ కార్డు, ఓటర్ హక్కులు కల్పించడం ద్వారా తెలంగాణ రాజకీయ సమతుల్యత దెబ్బతింటుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి" అని డిమాండ్ చేశారు.

కుమార్ స్పష్టంగా పేర్కొన్నారు

తెలంగాణలో వలస వ్యాపారులు సమాజ, ఆర్థిక, రాజకీయ రంగాలలో చొరబడుతూ స్థానికులను వెనుకబెడుతున్నారు. ఇది కేవలం వ్యాపార పోటీ కాదు, తెలంగాణ భవిష్యత్తు పట్ల ముప్పు. అందువల్ల ప్రజా ధర్మ పార్టీ, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు కలిసి తెలంగాణ ప్రజల హక్కుల రక్షణ కోసం ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి.

"తెలంగాణ భూమి – తెలంగాణ బిడ్డలదే,
ప్రతీ అవకాశమూ తెలంగాణ ప్రజలకే చెందాలి"
అని చుంచు కుమార్ ముక్తకంఠంతో ప్రకటించారు.



# ఘోర విమాన ప్రమాదం?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 28**

కెన్యాలో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో 12 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం మధ్యాహ్నం కెన్యాలోని క్వాలే కౌంటీలో టూరిస్టులతో ప్రయాణిస్తు న్న విమానం కూలిపోయి 12మంది మృతిచెందారు. 12మంది పర్యాటకులతో డయాని నుండి మాసాయి మారా వెళ్తున్న ఈ విమానం బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయింద ని,కెన్యా సివిల్ ఏవియేషన్ అథారిటీ తెలిపింది.ప్రమాదానికి కారణాలు తెలుసుకునేందుకు అధికారులు సంఘటనా స్థలంలో దర్యాప్తు చేస్తున్నారు.అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ విమానం ప్రఖ్యాత పర్యాటక ప్రాంతమైన మాసాయి మారా నేషనల్ రిజర్వ్ వైపు వెళ్తోంది. డయానీ ఎయిర్‌స్ట్రిప్ నుంచి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక కొండ ప్రాంతం, దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. మాసాయి మారా నేషనల్ రిజర్వ్ ఫారెస్టు ప్రపంచ పర్యాటక కేంద్రంగా ఉంది.




## జగిత్యాల ఫోక్సో కేసులో నిండితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష

జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 28 కొడిమ్యాలకు చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితుడు లంక దాసరి మల్లేశంకు జగిత్యాల న్యాయమూర్తి నారాయణ సోమవారం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 25,000 జరిమానా విధించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2021లో నిందితుడిపై పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు అయినట్లు ఆయన పేర్కొన్నారు.

